గురువారం 19 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com

ముఖ్యమంత్రి సహాయనిధికి కుమారి ఆంటీ విరాళం.. ఎంతంటే..! 2లో

చంద్రయాన్-4తో పాటు మూడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం! 3లో

జమిలి ఎన్నికలు.. కేంద్ర క్యాబినెట్ ఆమోదం 3లో

ప్రధాని మోదీని కలుస్తా: డోనాల్డ్ ట్రంప్.. 3లో

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యం

ఎంఎస్ఎంఈ నూతన పాలసీ రిలీజ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఎంఎస్ఎంఈ పాలసీ - 2024ని బుధవారం విడుదల చేశారు. 'చాలామంది విద్యార్థుల్లో డిగ్రీలు ఉన్నా పరిశ్రమలకు తగిన నైపుణ్యం ఉండడం లేదు. విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రేడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. నూతన విధానాలు రూపకల్పన చేయకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా తెలంగాణ ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.' అని సీఎం పేర్కొన్నారు.

అందుకే నూతన పాలసీ

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రేవంత్ తెలిపారు. 'రాష్ట్ర సంపదను పెంపొందించాలనే పాలసీ-2024ను ఆవిష్కరించాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు. రాష్ట్రంలో 65 ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. ఎంఎస్ఎంఈలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఎంఎస్ఎంఈలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది.' అని పేర్కొన్నారు.

అటు రేవంత్ రెడ్డి.. ఇటు కేటీఆర్..

ఒకే స్టేజీ పైకి రాజకీయ ప్రత్యర్థులు..ఎప్పుడంటే..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పొట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు. ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసిఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు. ఈనెల 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది. ఆయన తెలుగు వ్యక్తి కావడంతో హైదరాబాదులో ఆ పార్టీ సంస్మరణ సభను ఏర్పాటు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటు సీఎం రేవంత్ రెడ్డిని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరినీ ఆహ్వానించారు. రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. సీతారాం ఏచూరి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కచ్చితంగా హాజరయ్యే అవకాశం ఉంది. ఒకే వేదికపై ఇద్దరు రాజకీయ బద్ద శత్రువులు కూర్చోనున్నారు. సమావేశం ఏదైనా ఇద్దరు ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది.

గంగమ్మ ఒడికి గణనాథులు.. ముగిసిన నిమజ్జనాలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకుని బొజ్జ గణపయ్యను మళ్ళీ వచ్చే ఏడాది రమ్మనమని కోరుకుంటూ గంగమ్మ ఒడికి చేర్చే కార్యక్రమం ముగిసింది. గణపతి బప్పా మోరియా నినాదం%తొ% డప్పు చప్పుళ్లు.. తీన్మార్ స్టెప్పులతో హైదరాబాద్ వీధులు మోతెక్కిపోయాయి. అర్ధరాత్రి అయినా భక్తులు అలసిపోలేదు. తెల్లవారుజామునా ఎక్కడా ఉత్సాహం తగ్గలేదు. ట్యాంక్‌బండ్ కి వచ్చే రహదారులు అన్నీ జాతరను తలపించాయి. గణనాథుని నామ స్మరణతో గల్లీలు మార్మోగాయి. వినాయక నిమజ్జనోత్సవానికి ఒకప్పుడు ముంబై ఫేమస్. అయితే ఇప్పుడు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్ గా మారింది. చార్మినార్ నుంచి మొదలు పెడితే ట్యాంక్ బండ్ వరకు గ్యాప్ లేకుండా గణపయ్యలు దర్శనమిచ్చాయి. రాత్రయినా భక్తులు మాత్రం అలిసిపోలేదు. శోభాయాత్ర ప్రారంభమైనప్పుడు ఎంత ఉత్సాహంగా ఉన్నారో నిమజ్జనం అయ్యేవరకు అంతే ఉత్సాహంగా కనిపించారు. కోలాటాలు, నృత్యాలతో ట్యాంక్ బండ్ పరిసరాలు హోరెత్తాయి. ఏ దారి చూసినా ఏకదంతుడి భజనలతో మార్మోగాయి. భక్తులు బొజ్జ గణపయ్యకు అత్యంత భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్ దేదీప్యమానంగా వెలిగిపోయాయి. హుస్సేన్ సాగర్ తీరమంతా దీపాల కాంతుల్లో తీరొక్క గణపయ్యలతో కనుల విందు చేసింది.

బీఆర్ఎస్ ఆఫీసును కూల్చేయండి..

15 రోజులు టైం ఇచ్చిన హైకోర్టు..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. నల్గొండలోని బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 15 రోజుల్లోగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే నల్గొండలోని బీఆర్ఎస్ కార్యాలయానికి మున్సిపల్ అనుమతి లేనందున కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసేలా మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని ఆ పార్టీ నేతలు కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇక, వాదనల సందర్భంగా కోర్టు.. అక్కడ కార్యాలయం నిర్మించే ముందు అనుమతి తీసుకోవాలని, కార్యాలయం కట్టిన తర్వాత అనుమతి ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం చట్టాన్ని ఉల్లంఘించడమే అని పేర్కింది. చట్టాన్ని ఉల్లంఘించి కార్యాలయ నిర్మాణం చేపట్టారన్నారు. అనంతరం నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని హైకోర్టు ఆదేశించింది.

తెలంగాణ వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోడమే మా లక్ష్యం: శ్రీధర్ బాబు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేస్తున్నామని, దీని ద్వారా మా లక్ష్యం, మా ఆలోచన, మా దృక్పథాన్ని రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మాదాపూర్ లో జరిగిన ఎంఎస్ఎంఈ పాలసీ విడుదల కార్యక్రమంలో మాట్లాడిన శ్రీధర్ బాబు.. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారని చెప్పారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు అని వీటిని కాపాడుకోవాలని మా నాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. రాబోయే రోజుల్లో ఎంఎస్ఎంఈ అభివృద్ధిలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. పెద్ద పరిశ్రమలే కాదు, చిన్న మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందాలన్నారు. పరిశ్రమల సంఘాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే నూతన పాలసీని తీసుకువచ్చామన్నారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్...

మరో 2050 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జాబ్ క్యాలెండర్ ప్రకాశం ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న 2050(స్టాఫ్ నర్స్) ఉద్యోగాలను భర్తీ చేసేందుకు గాను బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ డైరెక్టర్ సంక్షేమం / మెడికల్ డైరెక్టర్ విద్యలో 1576 పోస్టులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 332 పోస్టులు, ఆయుష్‌లో 61, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ 01, ఎంఎన్ జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ %ఉ% రీజినల్ క్యాన్సర్ కేంద్రం లో80 పోస్టులతో మొత్తం 2050 పోస్టులను భర్తీ చేసేందుకు గాను నోటిఫికేషన్‌ను ఆరోగ్య శాఖ విడుదల చేసింది. అలాగే పైన తెలిపిన ఖాళీల సంఖ్యలో మార్పులు చేర్పులు ఉండవచ్చని.. ఖాళీలు పెరిగితే వాటిని జోడించడం, తగ్గించడం చేయవచ్చని సైతం ప్రకటనలో తెలిపారు. కాగా ఈ 2050 స్టాఫ్ నర్సుల పోస్టులకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్ ఈ నెల 28 నుండి ప్రారంభం కానుంది.

బీజేపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత.. కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు బుధవారం బీజేపీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావడంతో బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో తీవ్ర ఉద్రిక్తల మధ్య కాంగ్రెస్ నేతలు బీజేపీ కార్యాలయం ఎదుట బైఠాయించి బీజేపీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం ముట్టడికి తెలంగాణ కాంగ్రెస్ మహిళా విభాగం నేతలు యత్నించడంతో కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమ పార్టీ అధినేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మను కూడా దహనం చేశారు. ఈ క్రమంలో నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని కాంగ్రెస్ నేతలు ముట్టడించేందుకు యత్నించారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ మహిళా నేతలు బీజేపీ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. బీజేపీ నేతలు వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పసిబిడ్డల ప్రాణాలకు విలువేది? దీనిపై విచారణ జరపాలి: కేటీఆర్ 2లో

స్కూల్ బస్సు మిస్సవడంతో....క ఎమార్తెను దింపి వస్తూ..తల్లి దుర్మరణం 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ముఖ్యమంత్రి సహాయనిధికి కుమారి ఆంటీ విరాళం.. ఎంతంటే..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: ఇటీవల భారీ వర్షాల బీభత్సానికి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. అయితే.. ముంపు బాధితులను ఆదుకోవడానికి తమకు తోచినంత సాయం ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కుమారి అంటీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. కుమారీ ఆంటీ తన కుమార్తెతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి రూ.50 వేల చెక్కును అందజేశారు. ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20లక్షలు విరాళం అందజేసింది టెక్నో పెయింట్స్ సంస్థ. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిసి చెక్ అందజేశారు. నిన్న టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సీఎం సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, చిరంజీవి తన కుమారుడు, నటుడు రామ్ చరణ్ తరపున మరో రూ.50 లక్షలను కూడా అందజేశారు. ఇదే కాకుండా.. నటుడు అలీ సీఎం సహాయనిధికి రూ. 3 లక్షలు విరాళంగా అందజేశారు.

పసిబిడ్డల ప్రాణాలకు విలువేది? దీనిపై విచారణ జరపాలి: కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18:పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా అని, తప్పు చేయకపోతే సర్కారు ఈ లెక్కలను ఎందుకు దాస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గాంధీ హాస్పిటల్ లో ఒక నెలలో చనిపోయిన పసిపిల్లల జాబితా అంటూ సోషల్ మీడియాలో ఓ లిస్ట్ చక్కర్లు కొడుతోంది. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అంతేగాక దీనిపై విచారణ జరిపించాలని తెలంగాణ సీఎస్ ను డిమాండ్ చేశారు. దీనిపై ఆయన.. 48 మంది పసి గుడ్డులు.. 14 మంది బాలింత తల్లులు.. ఊహించుకుంటేనే ఒళ్లు జలదరిస్తోందని, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? వ్యవస్థలు పనిచేస్తున్నాయా? అని ప్రశ్నించారు. ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీ ఆసుపత్రిలో ఇంత విషాదం ఎవరి పాపం? ఆ పసిబిడ్డల ప్రాణాలకు విలువ లేదా? ఆ తల్లుల గర్భశోకానికి జవాబు ఉండదా? అని మండిపడ్డారు. తప్పు చేయకపోతే సర్కారు ఈ లెక్కలను ఎందుకు దాస్తోందని, ఎందుకు భయపడుతోందని నిలదీశారు ఈ విషయంపై విచారణ జరిపి, నిర్లక్ష్యం ఎక్కడ జరిగిందో పౌరులకు తెలియజేయాలని తెలంగాణ సీఎస్ ను డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ ట్వీట్ లో పేర్కొన్నారు.

తెలంగాణ పీసీసీ చీఫ్ కీలక నిర్ణయం - సీఎం, మంత్రులకు కొత్త రూల్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 18: టీ పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర మంత్రులకు సంబంధించి వారంతా ఇకపై వారానికి 2 రోజులు గాంధీ భవన్‌కు రావాలని నిర్దేశించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను, మంత్రులు రావాల్సిన షెడ్యూల్‌ను కూడా ఖరారు చేస్తూ ప్లాన్ రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ నిర్ణయం వెల్లడించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్కో మంత్రి గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభం అవుతుందని అంటున్నారు. అయితే, బాధ్యతల స్వీకరణ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తాను పీసీసీ అధ్యక్షుడిని అయినా కూడా సామాన్య కార్యకర్త తరహాలోనే ఉంటాననని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను ఇద్దరు విభిన్నమైన వ్యక్తులతో కలిసి పని చేశానని గుర్తు చేసుకున్నారు. వారిలో ఒకరు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరొకరు రేవంత్ రెడ్డి అని అన్నారు. తనకు గాంధీ భవన్‌తో 40 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. తాను పీసీపీ చీఫ్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని.. అలాగే తనకు ఇన్నీ రోజులు పదవి ఎందుకు రాలేదని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. తన పని తాను చేసుకుంటూ వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ పదవి కూడా అందుకే తనకు వచ్చిందని చెప్పారు. "గాంధీ భవన్‌లో ఎలాంటి పవర్ సెంటర్లు లేవు. ఒక్కటే సెంటర్ పవర్ రాహుల్ గాంధీ. ప్రతి రోజు నేను గాంధీ భవన్‌లో 6 గంటలు ఉంటాను. ప్రతి వారం ఒక ఇద్దరు మంత్రులు గాంధీ భవన్‌కు రావాల్సి ఉంటుంది. బుధవారం ఒకరు.. శుక్రవారం మరో మంత్రి అందుబాటులో ఉండాలి. నెలకు ఒకసారి సీఎం కూడా గాంధీ భవన్‌కు రావాల్సి ఉంటుంది" అని మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు.మహేశ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించే ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దీపాదాస్ మున్షీతో పాటుగా ఇతర కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొన్నారు.

స్కూల్ బస్సు మిస్సవడంతో..
కుమార్తెను దింపి వస్తూ..తల్లి దుర్మరణం

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 18: స్కూల్ బస్సు మిస్సవడంతో.. కుమార్తెను పాఠశాలలో వదిలేందుకు వెళ్లి తల్లి దుర్మరణం పాలైన ఘటన హైదరాబాద్‌లోని నాచారంలో చోటు చేసుకుంది. కుమార్తెను పాఠశాలలో వదిలి వస్తుండగా.. వంట గ్యాస్ సిలిండర్ల లోడుతో వస్తున్న లారీ స్కూటీని వెనుక నుంచి ఢీకొట్టింది. మహిళ మీద నుంచి లారీ చక్రం వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు నల్లకుంటకు చెందిన నీతా(38) గా గుర్తించారు. స్కూల్ బస్సు ఒక్క నిమిషం ముందు వెళ్లిపోయింది. దీంతో కుమార్తెను పాఠశాలలో దింపేందుకు స్కూటీపై బయల్దేరింది. కూతుర్ని పాఠశాలలో సురక్షితంగా దింపేసి, ఇంటికి తిరిగెళు ్తండగా.. లారీ రూపంలో ఆ మహిళను మృత్యువు కబళించింది. హైదరాబాద్‌లోని నాచారంలో బుధవారం ఉదయం 8.15 గంటల సమయంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. అక్కను స్కూల్లో దింపేసి తన తల్లి వస్తుందని బాలుడు ఆశగా ఎదురుచూస్తుండగా.. తన తల్లి మృతదేహం ఇంటికి తిరిగొచ్చింది. పాఠశాల నుంచి తిరిగొచ్చిన బాలిక.. తన తల్లి ఇకలేదని తెలిసి రోదించిన తీరు అందరినీ కలచివేసింది.

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. ఇక, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం..!

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 18: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారంజరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. కొత్త లిక్కర్ పాలసీకి ఆమోదం తెలిపింది.. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 100లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది.. రూ.99కే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు.. సీఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. వచ్చే దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది.. ఉచిత వంట గ్యాస్ అందిద్దామా..? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిద్దామా..? అనే అంశంపై మంత్రుల అభిప్రాయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం వైపే మెజార్టీ మంత్రుల మొగ్గు చూపారట.. ఇక, బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సీఎం చంద్రబాబు.. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి సమావేశంలో తీర్మానం చేశారు.. బీసీలకు రిజర్వేషన్లపై కేంద్రానికి సిఫార్సు చేసింది ఏపీ కేబినెట్.. దీంతో.. బీసీలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు మంత్రి సవిత..

సడెన్‌గా ఆస్పత్రికి మంత్రి జూపల్లి, డాక్టర్లపై ఆగ్రహం

ఇయ్యాల్టి న్యూస్, నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 18: నాగర్ కర్నూల్ కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరింటెండెంట్, ఇతర డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ.. రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు.

పిల్లలకు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల సెప్టెంబర్ 18: మంచిర్యాల జిల్లాలోని అంగన్వాడీల ద్వారా పిల్లల సంక్షేమం కోసం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా సమన్వయ కర్త రజిత, సిడిపివో తదితరులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషణ్ అభియాన్ పథకం క్రింద మంచి ఆహారం అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

జూనియర్ ఎన్టీఆర్ సినిమా చూపిస్తూ
బ్రెయిన్ సర్జరీ చేసిన ఏపీ ప్రభుత్వ వైద్యులు

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 18: ఏపీలోని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు ఓ రోగికి జూనియర్ ఎన్టీఆర్ సినిమా చూపిస్తూ బ్రెయిన్ సర్జరీ చేశారు. అవేక్ క్రానియాటమీ అని పిలిచే ఈ శస్త్రచికిత్స ఎంతో క్లిష్టమైనది. సాధారణంగా మూర్ఛతో బాధపడే రోగులకు ఈ శస్త్రచికిత్స నిర్వహిస్తుంటారు. ఇటీవల కాలంలో ట్యూమర్లతో బాధపడేవారికి కూడా అవేక్ క్రానియాటమీ నిర్వహిస్తున్నారు. ఈ శస్త్రచికిత్స సమయంలో రోగి మేల్కొని ఉండాల్సి ఉంటుంది. తద్వారా నాడీవ్యవస్థ చైతన్యవంతంగా ఉంటుంది... శస్త్రచికిత్స సులువు అవుతుంది. 55 ఏళ్ల అనంతలక్ష్మి అనే మహిళ కొన్నాళ్లుగా బ్రెయిన్ ట్యూమర్ (మెదడులో కణితి)తో బాధపడుతోంది. అవయవాలు చచ్చుపడినట్టు ఉండడం, తరచుగా తలనొప్పితో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా... మెదడులో ఎడమవైపున 3.3ఐ2.7 సెంటీమీటర్ల కణితి ఉన్నట్టు గుర్తించారు. ఇలాంటి కష్టసాధ్యమైన శస్త్రచికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో భారీగా ఖర్చవుతుంది. దాంతో అనంతలక్ష్మి కాకినాడ ప్రభుత్వాసుపత్రి వైద్యులను సంప్రదించింది. శస్త్రచికిత్స సమయంలో అనంతలక్ష్మి ప్రశాంతంగా ఉండేందుకు వైద్యులు ఆమెకు ఇష్టమైన జూనియర్ ఎన్టీఆర్ సినిమా 'అదుర్స్' లోని కొన్ని సీన్లను చూపించారు. శస్త్రచికిత్స చేసి విజయంతంగా ఆమె మెదడు నుంచి కణితిని తొలగించారు. ఈ ఆపరేషన్ కు రెండున్నర గంటల సమయం పట్టింది.

విత్తనశుద్ధితో అధిక దిగుబడి : జయశంకర్ వ్యవసాయ కళాశాల

ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, సెప్టెంబర్ 18: విత్తనాలను శుద్ధి చేసినప్పుడే వేరుశనగ పంటలలో అధిక దిగుబడి వస్తుందని జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వేరుశనగ విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రైతులు ఎక్కువ విస్తీర్ణంలో వేరుశనగ విత్తుతున్నారని, వేరుశనగ పంట సాగు చేసే ప్రయత్నంలో ఉండే విత్తనశుద్ధి అనేది చాలా ముఖ్యమైనదని జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రసన్న , వైష్ణవి , సౌమ్య తదితరులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు గణపతి రెడ్డి , ప్రతాప్ రెడ్డి , బలరెడ్డి , మల్లేష్ తదితరులు ఉన్నారు.

అంబర్ పేట డివిజన్ ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 35 ఏండ్లుగా ఏర్పాటు చేస్తోన్న గణేశుడి మండపంలో మంగళవారం లడ్డూ వేలం నిర్వహించారు.ఈ వేలం పాటలో అసోసియేష్ సభ్యుడు రత్నాకర్ రూ.2లక్షల 40 వేలకు లడ్డూను దక్కించుకున్నాడు. అసోసియేన్ ప్రతినిధులు కె.లింగారావు, వెంకటేశ్, శ్రీనివాస్‌రావు, తిరు పతి గుప్తా, రాఘవేందర్ , శ్రీకాంత్, మనోజ్‌యాదవ్, సురేష్, శివ యాద వ్, ఉపేందర్, వినోద్ యాదవ్, చారి, నర్సింగ్ గుప్తా, భాస్కర్ ,శ్రీనివాస్, గణేశ్, మల్లేష్, రాకేష్, అఖిల్, మారుతి, సాయి తదితరులు ఉన్నారు.

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 18

వినాయక నిమజ్జనం సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ వద్ద ఆ సంఘం ప్రతినిధులు వేలాది మంది భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాంచందర్ గుప్తా, అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, ప్రతినిధులు జైనా శ్రీనివాస్ గుప్తా, వెంకటేశ్ గుప్తా, కోల్పూరి సుధాకర్ గుప్తా, సత్యనారాయణ, పాత వెంకట రమణ, కవర్తి శ్రీనివాస్ , జిల్లా హరిబాబు , తిరుపతి గుప్తా, బెజుగం రాజు, అంజయ్య, రమేష్, మైసయ్య, మురళి, చీకోటి రాజు, రవీందర్, చంద్రమౌళి, చింతా కిషన్, నాగేశ్వర్ రావు, పెద్దిలింగం, రాజులు బాలరాజు తదితరులు ఉన్నారు.

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 18

అంగన్వాడీ వ్యవస్థను
నిర్వీర్యం చేసే కుట్రను ప్రభుత్వం మానుకోవాలి: సీఐటీయూ

ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల సెప్టెంబర్ 18: అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రను ప్రభుత్వం మానుకోవాలని, లేకుంటే ఐసిడిఎస్ రక్షణకై అంగన్వాడీ ఉద్యోగులు పోరాటానికి సిద్ధమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా ఐసిడిఎస్ జిల్లా పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ (సీఐటీయు) జిల్లా అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ, ఐసీడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ, వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాద్ సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ల ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని, ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) జిల్లా కమిటీ సభ్యులు సత్యవతి, అనురాధ, మహేశ్వరీ, భారతి, సరిత, పద్మ, శారదా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

ముగిసిన జమ్మూకాశ్మీర్ తొలి విడత పోలింగ్.. భారీగా ఓటింగ్ నమోదు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 18: జమ్మూకాశ్మీర్‌లో తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం 24 నియోజకవర్గాల్లో ఫస్ట్ ఫేజ్-1 ఓటింగ్ జరిగింది. ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారు. ఉదయం నుంచే ఓటర్లు.. ఓటేసేందుకు భారీగా క్యూ కట్టారు. దీంతో భారీగానే పోలింగ్ నమోదైనట్లుగా తెలుస్తోంది. మొత్తం 60 శాతానికి పైగా ఓటింగ్ నమోదైనట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌లో మూడు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తొలి విడతలో 24 నియోజకవర్గాల్లో మొత్తం 23 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) ప్రధానంగా పోటీ పడ్డాయి. రెండో విడత సెప్టెంబర్ 25న జరగనున్నాయి. మూడో విడత పోలింగ్ అక్టోబర్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం అక్టోబర్ 8న విడుదలకానున్నాయి.

శవాలను సింగారించి సెల్ఫీలు... ఇదిక్కడి వింతరా నాయినా...

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 18: ప్రపంచంలోని అనేక ప్రాంతాల ప్రజలు వివిధ సంప్రదాయాలను అనుసరిస్తారు. కానీ, ఇండోనేషియాలో ఉన్న దక్షిణ సులవేసిలోని టానా టోర్జా తెగ ప్రజలు ఒక వింత సంప్రదాయాన్ని అనుసరిస్తారు..! ప్రపంచంలో ఎక్కడా కనీవినీ ఎరుగని అరుదైన ఆచారాన్ని ఇండోనేషియాలోని టోర్జా తెగ వారు పాటిస్తారు. ఇండోనేషియాలోని దక్షిణ సులవేసిలోని ఎత్తైన ప్రాంతం టానా టోర్జా తెగ ప్రాంతం.. ఇక్కడి ప్రజలు అనుసరిస్తున్న వింత సంప్రదాయాల గురించి వింటే మీరు ఆశ్చర్యపోతారు. అంతే కాదు.. షాక్ అవుతారు కూడా. ఈ తెగ వారు చనిపోయిన తర్వాత తమ ప్రియమైన వారిని చాలా విచిత్రంగా గుర్తు చేసుకుంటారు. వారు తమ ప్రియమైన వారు చనిపోతే పాతిపెట్టరు. లేద కాల్చటం కూడా చేయరు.. మరేంచేస్తారంటే మీడియా కథనాల ప్రకారం.. టానా టోర్జా తెగ ప్రజల విచిత్రమైన ఆచారం ఏమిటంటే.. తమ బంధువులు, లేదా సొంత కుటుంబ సభ్యులు మరణిస్తే ఆ మృతదేహాన్ని పూడ్చిపెట్టడం గానీ, లేదా పూర్తిగా కాల్చడం గానీ చేయరు. సగం కాల్చి మృతదేహాలను ఇంటికి తీసుకుని

వెళ్తారు. మృతదేహాలను సగం వరకు కాల్చిన తర్వాత, ఈ వ్యక్తులు దానిపై పంది కొవ్వును రాసి ఆ శవాలను మమ్మీలుగా చేసి ప్రత్యేక నిర్మాణంలో ఉంచుతారు. ఆ నిర్మాణంలోకి కొందరు మాత్రమే వెళ్తుంటారు. ఇలా భద్రపరిచిన మృతదేహాలకు ఏటా వేడుక నిర్వహిస్తారు. మృతదేహాలను అక్కడ నిర్మాణల్లోంచి బయటకు తీసి అలంకరించి పండగ జరుపుకుంటారు.మా నెనె గా పిలిచే ఓ వింత ఆచారాన్ని టోర్జా తెగవారు కుటుంబ సభ్యులందరితో కలిపి జరుపుకుంటారు. ఇందులో భాగంగా ఏటా ఆగస్టు నెల చివర్లో జరిపే ఈ ఉత్సవంలో టోర్జా తెగ వారు మృతదేహాలకు కొత్త దుస్తులు తొడిగి, వారికి ఉన్న అలవాట్ల ప్రకారం వాటిని అందిస్తారు.. అవసరమైతే సిగరెట్ లాంటివి కూడా అందిస్తారు. వారితో ఫోటోలు దిగుతుంటారు. వారినలా అలంకరించడం మాత్రమే కాదు, వారితో మాట్లాడుతున్నట్లుగా, ఆహారం తినిపిస్తున్నట్లుగా నటిస్తూ ఆనందపడతారు. మరణించిన వ్యక్తి శరీరాన్ని కుళ్లిపోకుండా ఎంబామింగ్ చేస్తారు. ఎవరూ తాకకుండా ఏళ్ల తరబడి శరీరాన్ని భద్రపరుస్తారట. ఇక్కడ ప్రజల విశ్వాసం ప్రకారం.. ఎంత బాగా సంరక్షించబడిన శవం వారి కుటుంబీకుల్లో మంచి భవిష్యత్తును అందిస్తుంది. కాబట్టి మరణించిన వారిని ఉత్తమ స్థితిలో ఉండేలా ఆయా కుటుంబాలు చాలా కష్టపడతాయి. మృత దేహానికి స్నానం చేయించడం, వారితో మాట్లాడడం, వారి ఫొటోలు తీయడం, ఆహారం, పానీయాలు తయారు చేయడం, సిగరెట్‌లు తాగించటం వంటి కొన్ని ఆచారాలు కూడా పాటిస్తారు. అనేక జంతువులను కూడా బలి ఇస్తారు.వేడుకలు ముగిసిన తర్వాత, చనిపోయిన వారి సమాధులను శుభ్రం చేసి అక్కడే పాతిపెడతారు. ఈ ఆచారాన్ని వారు ప్రతి సంవత్సరం పాటలు, నృత్యాలతో ఉత్సహంగా నిర్వహిస్తారు. ఇదొక్కటే కాదు, గేదె నుండి పందుల వరకు అనేక జంతువులను కూడా బలి ఇస్తారు. ఒక వ్యక్తి ఎంత ధనవంతుడైతే అంత ఎక్కువ జంతువులను వధిస్తారు. వందకు చేరే వరకు ఈ సంఖ్య పెరుగుతుంది. వధించిన తరువాత, ఆ జంతువుల మాంసాన్ని ఈ వేడుకకు వచ్చే ప్రజలకు తినిపిస్తారు.

ఈ నెల 21న ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణం..!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 18: ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియామకమయైన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

అతిషి కొత్తగా సీఎంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అయితే, ప్రమాణస్వీకారం తేదీని మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించలేదు. మరో వైపు కొత్త ప్రభుత్వంలో ఎవరికి కేబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతున్నది. కేబినెట్‌లో పాత మంత్రులతో పాటు మరో కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలు సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తోంది.

జమిలి ఎన్నికలు.. కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 18: జమిలి ఎన్నికల నిర్వహణకు లైన్ క్లియర్ అవుతోంది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రక్రియకు బుధవాకవ కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ అందజేసిన రిపోర్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎట్టి పరిస్థితుల్లోనైనా జమిలి ఎన్నికలు నిర్వహించి తీరుతామని ఇటీవల కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదన చేసింది. సెప్టెంబర్‌లో ఆ ప్యానెల్ ఏర్పాటైంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే కోవింద్ ప్యానెల్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. న్యాయశాఖ ఆ రిపోర్టును ఇవాళ కేంద్ర క్యాబినెట్ ముందు ప్రవేశపెట్టింది. వంద రోజుల మోదీ సర్కార్ పాలన సందర్భంగా ఈ రిపోర్టును ముందుకు



తీసుకువచ్చారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ ప్రతిపాదించింది. కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలను చూసేందుకు ఇంప్లిమెంటేషన్ గ్రూపును ఏర్పాటు చేశారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. ఇక మున్సిపాల్టీలు, పంచాయితీ ఎన్నికలకే రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్వహిస్తుందని రిపోర్టులో తెలిపారు.

చంద్రయాన్-4తో పాటు మూడు భారీ ప్రాజెక్టులకు ఆమోదం!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 18: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో చంద్రయాన్-4, వీనస్ మిషన్, ఇండియన్ స్పేస్ స్టేషన్, తదుపరి తరం ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రుడిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇస్రో వీటికి సంబంధించిన పనులను ప్రారంభించనుంది. ఈ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి, పెద్దవి.

ఇప్పటికే చంద్రునిపైకి మూడు మిషన్లను పంపింది. చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్‌ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇస్రో ఇప్పటికే మార్స్ మిషన్‌పై కసరత్తు చేస్తోంది. దీనితో పాటు, గగన్‌యాన్ మిషన్‌కు కూడా ఆమోదం లభించింది. భారత్ తన వ్యోమగాములను గగన్‌యాన్ ద్వారా పంపే ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. చంద్రుడిపై దిగిన తర్వాత భూమికి తిరిగి వచ్చేలా సాంకేతికతను అభివృద్ధి చేసి చంద్రయాన్-4 మిషన్ ద్వారా ప్రపంచానికి చూపించే యోచనలో ఉంది. ఇందుకోసం వీనస్ ఆర్బిటర్ మిషన్‌పై ఇస్రో కసరత్తు చేస్తోంది. వీనస్ గ్రహం గురించి అర్థం చేసుకోవడానికి ఇది చాలా సహాయపడుతుంది. భారత అంతరిక్ష కేంద్రం (బీఏఎస్) నిర్మాణానికి కూడా మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటిది అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ ఇక్కడికి వచ్చి పరిశోధనలు చేస్తున్నారు. రెండవ స్టేషన్ చైనాకు చెందిన చెందినది.

ప్రధాని మోదీని కలుస్తా: డోనాల్డ్ ట్రంప్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 18: గప్రధాని నరేంద్ర మోదీ .. ఈనెల 21 నుంచి అమెరికాలో టూర్ చేయనున్నారు. అయితే ఆ సమయంలో ఆయన్ను కలవనున్నట్లు అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. మిచిగన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రధాని మోదీ అద్భుతమైన వ్యక్తిని అని ట్రంప్ కీర్తించారు. తనను కలిసేందుకు మోదీ అమెరికా వస్తున్నారని ట్రంప్ వెల్లడించారు. కానీ ఎక్కడ, ఎప్పుడు ఎలా వాళ్ల భేటీ ఉంటుందో స్పష్టంగా తెలియదు.సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు జరిగే క్వాడ్ సమావేశాల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విల్మింగ్టన్‌లో నాలుగోసారి ఈ శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. న్యూయార్క్‌లోని భారతీయ సంతతి ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే సదస్సులో మోదీ ప్రసంగిస్తారు. మోదీ, ట్రంప్ చివరిసారి 2020 ఫిబ్రవరిలో కలిశారు. భారత్‌లో ట్రంప్ పర్యటించిన సమయంలో ఆ భేటీ జరిగింది.నాలుగో క్వాడ్ నేతల శిఖరాగ్ర సమావేశం విల్మింగ్టన్‌లో 21న ప్రారంభమవుతుందని, దీనికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా విచ్చేస్తారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ఏడాది క్వాడ్ సమ్మిట్‌ను నిర్వహించే బాధ్యత భారత్‌దని, అయితే తామే ఈసారి దానిని నిర్వహిస్తామంటూ అమెరికా చేసిన అభ్యర్థన మేరకు ఈ సమావేశాన్ని 2025లో నిర్వహించడానికి భారత్ అంగీకరించినట్టు ఆ శాఖ ప్రతినిధి చెప్పారు.

కోల్‌కతా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం ఘటన....

నడి రోడ్డుపై డాన్స్ చేసిన హీరోయిన్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 18: గత నెల నుంచి కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా ఎంతటి విధ్వంసం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ ఘటనపై దేశం నలుమూలలా నిరసనలు వెల్లువెత్తాయి. ఇప్పటికే పలువురు ఈ ఘటనను ఖండిస్తున్నారు. తాజాగా డాక్టర్ హత్య ఘటనపై ఓ హీరోయిన్ భిన్నంగా నిరసన తెలిపింది. రోడ్డు మీదకు వచ్చి డ్యాన్స్ చేస్తోంది. దీనికి సంబంధించిన సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది.సెలబ్రిటీలు బయటకు వచ్చి నిరసన తెలిపితే ప్రభుత్వం త్వరగా స్పందిస్తుందని పలువురు నెటిజన్లు, అభిమానులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఇలా రోడ్డుపై డ్యాన్స్ చేసిన హీరోయిన్ ఈ మోక్షసేన్ గుప్తా. ఈ ముద్దుగుమ్మ బెంగాల్

ప్రాంతానికి చెందింది. మోక్ష సేన్‌గుప్తా టీచర్ గా తన కెరీర్ ను ప్రారంభించారు. తర్వాత నటనపై దృష్టి సారించింది. మొదటగా తాను బెంగాలీ సినిమాల్లో నటించింది. తర్వాత సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం ఘటన జరిగిన సమయంలో తాను హైదరాబాద్‌లో ఉన్నానని, విషయం తెలిసిన వెంటనే బెంగాల్‌కు వచ్చానని మోక్ష వివరించాడు. ఓ కళాకారిణిగా నిరసన తెలిపానని పేర్కొన్నారు. కళ ద్వారా సమస్యను వివరించే ప్రయత్నం చేశానన్నారు. ఈమె నీతోనే నేను, అలనాటి రామచంద్రుడు, ఐ హేట్ యు తదితర చిత్రాలలో కూడా నటించింది. ధనరాజు, సముద్రఖని కాంబినేషన్లో తెరకెక్కిస్తున్న చిత్రంలో కూడా మోక్షసేన్ గుప్తా నటిస్తున్నదట. అంతేకాదు ఈ సినిమాలే కాకుండా.. తెలుగులో మరికొన్ని చిత్రాలలో నటిస్తున్న ఈ బెంగాలీ భామ ఇలా రోడ్డుపైన డాన్స్ చేయడంతో చాలామంది ఈమెను మెచ్చుకుంటున్నారు. అయితే..వైద్యురాలిపై దారుణానికి ఒడిగట్టిన అందరిని ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నారు. కోల్ కతా వైద్యురాలి మృతిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా వైద్యులు నిరసన తెలియజేస్తున్న విషయం తెలిసిందే.

ఆఫీసు సమయంలో సెలిలి బ్రేక్..!.. పుతిన్ ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 18: రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంపై యావత్ ప్రపంచం దృష్టి సారిస్తోంది. ఈ యుద్ధం చాలా ఆందోళనలను కలిగించింది. అయితే తాజాగా రష్యాలో తీసుకున్న మరో నిర్ణయం సంచలనంగా మారింది. ప్రస్తుతం రష్యా జనాభా క్షీణతపై ఆందోళన చెందుతోంది. రష్యాలో జనాభా తగ్గుతోందట. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పరిస్థితి మరింత దిగజారింది. దీని కారణంగా రష్యన్ యువకులు దేశం నుంచి వలసపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకొచ్చింది. రష్యా ఆరోగ్య మంత్రి డాక్టర్ యెవ్జెనీ షెస్టోపలోవ్ ఆఫీసుకు వెళ్లేవారు లంచ్, కాఫీ సమయాన్ని సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవడానికి

ఉపయోగించాలని సూచించారు. రష్యా యొక్క సంతానోత్పత్తి రేటు ప్రతి స్త్రీకి 1.5 పిల్లలకు చేరిన తర్వాత ప్రకటన వెలువడింది.జనాభా తగ్గుదల ఆందోళనపై ఆరోగ్య మంత్రి డాక్టర్ షెస్టోపలోవ్ మాట్లాడుతూ.. ప్రజలపై ఉన్న పని భారమే వారు కుటుంబాలను మొదలుపెట్టేందుకు ఇష్టపడకపోవడానికి కారణన్న వాదనలను కొట్టివేశారు. "జీవితం చాలా వేగంగా ఎగురిపోతుంది." అని షెస్టోపాలోవ్ వ్యాఖ్యానించారు. 12 నుంచి 14 గంటలు పనిచేసేవారు కూడా సంతానోత్పత్తి కోసం వారి విరామాలను ఉపయోగించాలని అన్నారు. రష్యా ప్రజల రక్షణ తమ అత్యున్నత జాతీయ ప్రాధాన్యమని పుతిన్ గతంలోనే స్పష్టం చేశారు. "రష్యా భవితవ్యం. మనలో ఎంతమంది ఉంటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఇది జాతీయ ప్రాముఖ్యత కలిగిన సమస్య," అని అన్నారు. అయితే తగ్గుతున్న జనాభాను అధిగమించేందుకు .. ఉద్భవించిన ఈ పరిష్కారం ఇతర సమస్యలకు దారితీస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు...

కేంద్రంపై ఖర్గే విమర్శలు

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 18: గ'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానం ఆచరణ సాధ్యంకాదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని ఖర్గే అభివర్ణించారు. "ఇది జరగదు. ఈ విధానాన్ని ప్రజలు ఆమోదించరు" అని ఆయన అన్నారు. వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఖర్గే

ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ప్రతిపాదిత ఎన్నికల విధానాన్ని కాంగ్రెస్‌తో సహా మొత్తం 15 విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 19 సెప్టెంబర్ 2024

చూసి ముర్వాలే

నేడే 'దేవర' ఆయుధ పూజ.. ఎన్నింటికి అంటే..? ఏ రేంజ్‌లో ఉంటుందో..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: ఎన్టీఆర్ దేవర సినిమా రిలీజ్ కి దగ్గర పడుతుండటంతో వరుస అప్డేట్స్, వరుస ప్రమోషన్స్ తో దూసుకెళ్తుంది మూవీ యూనిట్. ఇప్పటికే మూడు సాంగ్స్, ట్రైలర్స్ రిలీజ్ చేసి సినిమాపై భారీ అంచనాలు పెంచారు. సినిమా సెప్టెంబర్ 27న రిలీజ్ కాబోతుంది. ఇటీవల ఆయుధ పూజ సాంగ్ రానుంది అని వార్తలు వచ్చాయి.తాజాగా దేవర సినిమా నుంచి ఆయుధ పూజ సాంగ్ అప్డేట్ ఇచ్చారు మూవీ యూనిట్. ఎన్టీఆర్ కొత్త పోస్టర్ రిలీజ్ చేస్తూ ఆయుధ పూజ సాంగ్ నేడు 9న ఉదయం 11.07 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్టు ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ ఈ పాట కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మూడు పాటలతో మెప్పించిన దేవర మరి ఈ ఆయుధ పూజ సాంగ్ తో ఏ రేంజ్ లో మెప్పిస్తాడో చూడాలి.

టాలీవుడ్‌లో కొత్త భామ.. పరువాలతో అదర గొడుతున్న ప్రగ్య నయన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: టాలీవుడ్ లో కొత్త హీరోయిన్ ప్రగ్య నయన్ వైరల్ అవుతుంది. ఇటీవలే కళింగ సినిమాలో అలరించింది. సోషల్ మీడియాలో, ప్రెస్ మీట్స్ లో ఇలా తన పరువాలతో అదరగొడుతుంది.

ఇంద్ర ధనస్సు రంగుల మధ్య వెలిగిపోతూ...

చందమామ చెల్లెలు నిషా అగర్వాల్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: నిషా అగర్వాల్ అనే కన్నా కాజల్ అగర్వాల్ సోదరి అంటే అందరకీ వెంటనే ఠక్కున గుర్తొస్తుంది. సినిమాల్లో కన్నా సోషల్ మీడియాలోనే యాక్టివ్ గా ఉంటుంది నిషా...

యుద్ధా మూవీ ప్రమోషన్స్‌కి హాట్‌గా..

ముస్తాబైన మాళవిక మోహనన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: యుద్ధా మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం మూవీ ప్రమోషన్స్?లో చిత్రబృందం బిజీగా ఉంది. మాళవిక మోహనన్ కూడా ప్రస్తుతం అదే పనిలో ఉంది.

నాలుగు పదులు వయసులోనూ గ్లామర్ మెరుపులు..

శ్రియా అందాలు చూస్తే అంతే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: నాలుగు పదుల వయసు దాటినా గ్లామర్ షోలో తగ్గేది లేదంటోంది అందాల తార శ్రియా శరణ్. బిడ్డకు తల్లైనా తరగని అందాలతో కుర్రాళ్లలో హీట్ పుట్టిస్తోంది. తాజాగా ఈమె షేర్ చేసిన పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

12 రోజులు వాళ్ళతో గడిపితే కారు, ఫ్లాట్ గిఫ్ట్‌గా ఇస్తామన్నారు..

టాలీవుడ్ నటి కామెంట్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం జానీ మాస్టర్ కేసు సంచలనం సృష్టిస్తుంది. తన అసిస్టెంట్ తో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చాయి. జానీ మాస్టర్ పై ఓ యువతీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను జానీ లైంగికంగా వేధించాడని, మతం మార్చుకుంటే పెళ్లి చేసుకుంటాను టార్చర్ చేశాడని, అలాగే ఎవరికైనా చెప్తే అవకాశాలు రాకుండా చేస్తాను అని బెదిరించాడని ఆమె ఆరోపించింది. ఇక ఇప్పుడు జానీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదిలా ఉంటే 24 క్రాఫ్ట్స్‌లో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక మాలీవుడ్‌ను కుదిపేసింది. కమిటీ ఏర్పాటుకు కోలీవుడ్, శాండిల్‌వుడ్‌లో డిమాండ్లు తెరపైకి వచ్చాయి. అలాగే చాలా మంది నటీమణులు బయటకు వచ్చి తమకు ఎదురైన లైంగిక వేధింపుల గురించి బయట పెడుతున్నారు. ఇప్పటికే చాలా మంది బయటకు వచ్చు దైర్యంగా మాట్లాడారు. కాగా ఇప్పుడు మరో నటి కాస్టింగ్ కౌచ్ గురించి షాకింగ్ విషయాలు బయట పెట్టింది. ఆమె నటి గాయత్రి గుప్తా ఈమె గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. గాయత్రి గుప్తా చిన్న చిన్న సినిమాల్లో నటించింది. హీరోయిన్ ఫ్రెండ్ గా కొన్ని సినిమాల్లో చేసింది. ఫిదా సినిమాలో సాయి పల్లవి ఫ్రెండ్ గా చేసింది. అలాగే పలు వివాదాలతోనూ గాయత్రి గుప్తా పాపులర్ అయ్యింది. గతంలో బిగ్ బాస్ షో పై షాకింగ్ కామెంట్స్ చేసింది. గాయత్రి గుప్తా గతంలో మాట్లాడుతూ.. బిగ్ బాస్ షోను బ్యాన్ చేయాలని కూడా ఆమె డిమాండ్ చేసింది. తనకు బిగ్ బాస్ ఆఫర్స్ వచ్చిందని.. కానీ దాన్ని ఆమె తిరస్కరించాను అని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే తాజాగా గాయత్రి గుప్తా ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. లైంగిక వేధింపుల గురించి కామెంట్స్ చేసింది. తెలుగులో పలు సినిమాలు చేసిన ఆమెకు బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్స్ వచ్చాయి అని చెప్పింది. బాలీవుడ్ లో కొందరు తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడు అని చెప్పుకొచ్చింది. అప్పుడు నన్ను 12 రోజులు వాళ్లతో గడపాలని అడిగారు. అలా చేస్తే ఓ ఫ్లాట్, కారుతో పాటు పది లక్షల రూపాయలు ఇస్తానని చెప్పారు. దాంతో నేను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక అక్కడి నుంచి వచ్చేశాను అని తెలిపింది. ఇలా కాస్టింగ్ కౌచ్ అనేది అన్ని చోట్ల ఉంది అని చెప్పుకొచ్చింది గాయత్రి గుప్తా.

మరిన్ని చిక్కుల్లో కంగనా రనౌత్..

సెన్సార్ చిక్కులతో విడుదల కాని చిత్రం

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 18: తాను సొంతంగా తెరకెక్కించిన వివాదాస్పద చిత్రం 'ఎమర్జెన్సీ'తో బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చిక్కుల్లో పడింది. తాజాగా ఆమెకు ఇబ్బందులు మరింత ఎక్కువయ్యాయి. చండీగఢ్ లోని ఓ జిల్లా కోర్టు కంగనకు నోటీసులు జారీ చేసింది. జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది రవీందర్ సింగ్ బస్సి ఆమెపై కోర్టులో పిటిషన్ వేశారు. 'ఎమర్జెన్సీ' సినిమాలో సిక్కుల ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం కంగన చేసిందని తన పిటిషన్ లో రవీందర్ సింగ్ ఆరోపించారు. సిక్కులను కించపరిచేలా చూపించడమే కాకుండా, సిక్కు సామాజికవర్గంపై పలు అసత్య ఆరోపణలు చేశారని... ఆమెపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో కంగనకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జీవితం, ఎమర్జెన్సీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రానికి కంగన దర్శకత్వం వహించారు. వాస్తవానికి సెప్టెంబర్ 6న ఈ చిత్రం విడుదల కావాల్సి ఉంది. ఇప్పటికే సినిమా ట్రైలర్ కూడా విడుదలయింది.

అయితే, ఈ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. వివాదాస్పద సన్నివేశాలను తొలగించిన తర్వాతే సినిమాను విడుదల చేయాలని పిటిషన్ లో కోరారు. ఈ సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడంతో... విడుదలను వాయిదా వేశారు. సెన్సార్ క్లియరెన్స్ వచ్చిన తర్వాత కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.